మినీ ట్యాంక్‌బండ్‌ను అందుబాటులోకి తెస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

ట్యాంక్‌బండ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్/ అచ్చంపేట టౌన్, జనవరి 5 : పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ మల్లమ్మ కుంటను ఆధునీకరించి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఆయన మినీ ట్యాంక్ బండ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌ను ఆధునీకరించిచాలని అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మల్లంకుంట పరిసర ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను కలిసి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, నీటి పారుదల శాఖ ఏఈ రమేశ్, నాయకులు వై.శ్రీనివాసులు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

తిమ్మాజిపేట, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్కూల్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చదవడం,రాయడం రావాలన్నారు. దీంతో పాటు గణితం ఇతర సబ్జెక్ట్‌లో వారిని మెరుగు పర్చాలన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై పాఠశాలల వారిగా సమీక్షించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం సత్యనారాయణ శెట్టి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తాడూరు, జనవరి 5 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట శుక్రవారం ఎస్సై రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు. వాహనాలకు సంబంధించి పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు ప్రభుత్వం డిస్కౌంట్ సౌకర్యం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 5 : ఇంటర్ విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్య అందించాలని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే నెల రోజుల అభ్యాసనే కీలకమని, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యంగా అధ్యాపకులు పని చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం తగ్గకూడదన్నారు. ప్రతిరోజు స్టడీ అవర్స్‌లో ముఖ్యమైన అంశాలను చదివించాలని సూచించారు. అనంతరం కళాశాల రికార్డులను పరిశీలించారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వాముల ఇరుముడి

వెల్దండ, జనవరి 5 : మండల కేంద్రం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. స్థానిక బుధార్‌పేట ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిగా భక్తులు పాల్గొని స్వాముల ఇరుముడిలో వడిబియ్యం పోశారు. అనంతరం వేదమంత్రాల మధ్య పండితులు, గురుస్వాములు ఇరుముడితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఉన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

కొల్లాపూర్, జనవరి 5: మండలంలోని అమరగిరి చెంచుపెంటలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్‌లాల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమయ్యింది. ఈ శిబిరంలో పెంట్లవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చెంచులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, డీపీవో రేణయ్య, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు, సబ్ యూనిట్ అధికారి కిషోర్, సూపర్‌వైజర్లు వెంకటమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బిడ్డకు డాక్టరేట్

ఇస్రో చైర్మన్ సోమనాథ్ చేత పట్టా అందుకుంటున్న శ్రీనునాయక్

చారకొండ, జనవరి 5 : మండలంలోని మర్రిపల్లి పంచాయతీ పరిధిలో బొడబండ తండాకు చెందిన గిరిజనబిడ్డ సభావట్ శ్రీనునాయక్ జేఎన్టీయూ హెచ్ పర్యావరణ శాస్త్రం విభాగంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేసినట్లు ఆయన శుక్రవారం పేర్కొన్నారు. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి, ఇస్రో చైర్మన్ డా.ఎస్.పి సోమనాథ్ చేతుల మీదుగా పట్టా అందుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేశ్‌నాయక్, బంధువులు, స్నేహితులు అభినందించారు.

వైభవంగా సంతోషిమాత మండల పూజ

నాగర్‌కర్నూల్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో గల సంతోషిమాత ఆలయంలో శుక్రవారం మండల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పట్నం సురేశ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, దుర్గా హోమం, ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన, లలితా సహస్ర పారాయణం చేశారు. కార్యక్రమంలో అర్చకులు ప్రకాశ్‌శర్మ, రామకృష్ణశర్మ, జితేంద్రశర్మ, రవికాంత్‌రావు, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజాసేవలో బ్యాంకర్లు ముందుండాలి

- నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి
- ప్రాధాన్యతా రంగాలకు ఎక్కువ రుణాలందించాలి
- చెంచులకు జన్‌మన్ బ్యాంక్ అకౌంట్లు, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డులు అందించాలి
- కలెక్టర్ ఉదయ్ కుమార్

బ్యాంకు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 5: ప్రజలకు సేవలం దించడంలో బ్యాంకర్లు ముందు వరసలో ఉండాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఎన్ఐసీ సమావేశ మందిరంలో కలెక్టర అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద కేటాయించిన లక్ష్యాలను బ్యాంకర్లు ఖచ్చితంగా చేరుకోవాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వివిధ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలోని 8 మండలాల పరిధిలోని చెంచు గూడాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్‌మ న్ ఆదివాసీ న్యాయ అభియాన్ ద్వారా చెం చుల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు యుద్ధ ప్రాతిపదికన జన్ మన్ బ్యాంకు అకౌంట్లు, కిసాన్ క్రెడిట్ కార్డులు ఆధార్ కార్డులను వెంటనే అం దించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా వారి జీవన స్థితిగతులు ఆర్థికంగా మెరుగుపడతాయని అందుకు బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిట్ మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) కింద జిల్లాకు 293 యూనిట్లు మంజూరు చేయాలనే లక్ష్యం కేటాయించగా, 144 యూనిట్లు మంజూరు చేయగా, 75 యూనిట్లకు మాత్రమే రుణాలు పంపిణీ చేశారన్నారు. వీవర్స్ ముద్రా పథకం లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు. బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను 100 శా తం చేరుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం పంట రుణాల లక్ష్యం రూ.3456.16 కోట్లు కాగా, సెప్టెంబర్ నాటికి రూ.1058.51 కోట్లు అందించినట్టు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రుణాల లక్ష్యం రూ.4964.80 కోట్లకు, రూ.1597.85 కోట్లు రుణాలు అందించినట్లు వివరించారు. డీఆర్డీఏ ద్వారా 9299 స్వయం సహాయక సంఘాలకు రూ.362.87 కోట్ల రుణ లక్ష్యం కాగా, రూ.294 01 కోట్లు అందించినట్లు వెల్లడించారు. 81.02 శాతం రుణాలు బ్యాంకర్లు, సంబంధిత అధికారులు 100 శాతం రుణాలు అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీడీఎం అఖిల్ పున్న, ఎల్డీఎం దేవజిత్ భర్వ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ కిషోర్ పాండే, డీఆర్డీఏ నర్సింగ్‌రావు, జిల్లా పశుఅధికారి రమేశ్, ఈడీ రాంలాల్, జనార్దన్ పాల్గొన్నారు.

నాబార్డు పొటెన్షియల్ ప్రణాళిక విడుదల

2024-25 సంవత్సరానికి గాను రూ.6వేల కోట్లతో నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ ప్రణాళికను శుక్రవారం కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్(పీఎల్‌పీ)ని సిద్ధం చేసిందని సూచించారు. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక, ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుందని, దీని ఆధారంగా చేసుకుని, జిల్లాలోని లీడ్ బ్యాంక్ బ్యాంకుల ద్వారా అమలుకు వార్షిక క్రెడిట్ ప్లాన్ (ఏపీసీ)ని సిద్ధం చేసిందని తెలిపారు. యజేశారు. దీని ప్రకారం జిల్లాకు సంబంధించిన 2024– 25 పీఎల్‌పీని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. పంట ఉ త్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ.385కోట్లు, వ్యవసాయం అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ రుణాలు రూ.885 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం రూ.98 కోట్లు, సూక్ష్మ చిన్న, మధ్యతరహా సంస్థలు కోసం రూ.438 కోట్లు జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ. 6,172 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసిందని తెలిపారు. కార్యక్రమంలో డీడీఎం అఖిల్ పున్న, ఎల్డీమ్, ఆర్బిఐ ఎల్డిఓ, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి

శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

అచ్చంపేట రూరల్, జనవరి 5: ప్రజాపాల న దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం పరిషత్ సమావేశ మందిరంలో అన్ని మండలాల కంప్యూటర్ ఆపరేటర్, టైపిస్టులకు శిక్షణ కార్యక్రమం నిర్వించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తులను ఈనెల 15 వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో శిక్షకులు సాయికీర్తన్, కమిషనర్ శ్రీహరిరాజు, డీఎల్‌పీవో వెంకటయ్య, ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.

సాంఘిక గురుకుల పాఠశాల తనిఖీ

అమ్రాబాద్, జనవరి 5: మండలంలోని మన్ననూర్ సాంఘిక గురుకుల పాఠశాలను అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ప్రహరీని అనుసరించి అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని, సంబంధిత నిర్వాహకులకు నోటీసులను జారీచేయాలన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

వెల్దండ : బైరాపూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

వంగూరు, జనవరి 5 : అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. తిరుమలగిరిలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం : ఆర్డీవో

వెల్దండ, జనవరి 5 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సదియోగపర్చుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు, బైరాపూర్ సర్పంచ్ దార్లకుమార్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసీల్దార్ రవికుమార్ ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జనవరి 5 : మండలంలోని వెంకటాపూర్, జంగారెడ్డిపల్లి తర్నికల్ తండా, బెక్కర గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో తాసీల్దార్ ఇబ్రహీం ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, జనవరి 5 : శుక్రవారం చారకొండ, జూపల్లి, తిమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో వెంకటేశ్ పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, జనవరి 5 : పోలెపల్లి, వీరంరాజుపల్లి, మంగళకుంటపల్లి, రాంనగర్‌తండాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో దేవన్న, తాసీల్దార్ సలీమొద్దీన్ పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.

కొనసాగిన ప్రజాపాలన

కొల్లాపూర్,జనవరి 5: లచ్చనాయక్ తండా, అమరగిరి, బోడబండతండాలో శుక్రవారం ప్రజాపాలన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు శంకర్ నాయక్, తాసీల్దార్ శ్రీకాంత్ దరఖాస్తులను స్వీకరించారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 5: మండలంలోని నాగులపల్లితండా, నార్యానాయక్‌తండా, గుండేవాల్యానాయకర్‌తండాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలచంద్రసుజన్ , తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి షర్ఫుద్దీన్

- జిల్లా మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్

ఉప్పునుంతల, జనవరి 5: విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల సముదాయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు తొలి మెట్టు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ విజయ్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి,ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణ పనులు నిలపాలి

వెల్దండ, జనవరి 5 : మండలంలోని తిమ్మినోనిపల్లిలో శేఖర్‌రెడ్డి అక్రమ నిర్మాణ పనులు చేపట్టడంపై గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గుడి స్థలంలో నిర్మాణం చేస్తున్నాడని ఆరోపించారు. అదే విధంగా కుప్పగండ్లలో గ్రామ నడిమధ్యలో ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లను తొలగించాలని సర్పంచ్ శారదమ్మ, ఉపసర్పంచ్ రమేశ్, ఆశోక్‌తేజ కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

- జేఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జమ్ముల సతీశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 5 : క్రీడలతో మానసికోల్లాసం పొందవచ్చని జేఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జమ్ముల సతీశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ మైదానంలో జేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.1లక్ష, రెండో బహుమతి రూ.50 వేలు అందజేస్తున్నామన్నారు. యువత అన్ని రంగాల్లో రాణిచాలనే లక్ష్యంతో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండా నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న జేఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జమ్ముల సతీశ్‌రెడ్డి

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు

కల్వకుర్తిలో అక్షింతలను అందజేస్తున్న నిర్వాహకులు

కల్వకుర్తి, జనవరి 5 : శ్రీరాముని జన్మస్థలం అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షింతలను శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో ఇంటింటికీ పంపిణీ చేశారు. హిందూ సంఘం ఆధ్వర్యంలో భజనలు, సంకీర్తనలతో కాలనీవాసులు ఇంటింటికీ వెళ్లి పవిత్ర అక్షింతలను పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలోని గర్భగుడిలో శ్రీరాముడిని ప్రాణఃప్రతిష్ఠ నేపథ్యంలో ఇండ్లను శుభ్రం చేసుకుని, మామిడి ఆకులతో అలంకరించుకోవడంతో పాటు పండుగ జరుపుకోవాలని హిందూసంఘాల సభ్యులు చెప్పారు. పెద్దలతో అక్షింతలను తలపై వేయించుకొని పూల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కిశోర్, దుర్గాప్రసాద్, పార్వతి, వివేకానంద, రాజేందర్, రవిగౌడ్‌ప నరసింహ, శివ, భాగ్యమ్మ, చింటూ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్,జనవరి 5: మండలంలోని రామాపురంలో శుక్రవారం రామ భక్తులు అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర పూజిత అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేఖర్‌యాదవ్, రామస్వామియాదవ్, రామస్వామి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 5: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర టెస్ట్ ఆధ్వర్యంలో మండల ంలోని పెద్ద కార్‌పాముల గ్రామంలో శ్రీరామ పూజిత అక్షంతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ తీర్థ క్షేత్ర సభ్యుడు లక్ష్యం కాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రామ మందిర విశిష్టతను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ శ్రీరాముడి చిత్రపటంతో పాటు అక్షింతలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నిర్మల , కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

తాడూరు, జనవరి 5 : వసతి గృహ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని ఎంపీపీ శ్రీదేవి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, బీసీ హాస్టల్‌లో విద్యార్థులు తక్కువ ఉన్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ శివలీల, విండో చైర్మన్ సమ్మద్‌పాషా, ఎంపీడీవో గంగమోహన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం

కోడేరు, జనవరి 5: వనపర్తి నుంచి కోడేరు మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సును శుక్రవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్సు సౌకర్యం లేక పోవడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈవిషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వనపర్తి ఆర్టీసీ డీఎంతో మాట్లాడి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించారన్నారు. కార్యక్రమంలో నాయకులు చలపతిరావు, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌కరీం, సురేందర్‌రెడ్డి, నాగశేషయ్య, చామంతిరాజు పాల్గొన్నారు.

లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

అచ్చంపేట, జనవరి 5: లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌ను శుక్రవారం అచ్చంపేట గిరిజన యువకులు సన్మానించారు. ముందుగా ఆయన ఉమామహేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జీవీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొర్రవంశీ, జిల్లా అధ్యక్షుడు మూడావత్ శివ, దశరథం, గణేశ్, కిషన్, ప్రవీణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

ఊర్కొండ, జనవరి 5 : మండలంలో నిరుపేద విద్యార్థి చదువుకు రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు జనార్దన్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం ముచ్చర్లపల్లికి చెందిన వివేక్, 8వ తరగతి మండల కేంద్రంలో వెంకటబలరామయ్య మెమోరియల్ సెంటర్ స్కూల్‌లో చదువుతున్నాడు. స్కూల్ ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నాడని తెలుసుకొని చదువుకు రూ.10వేలు తన అనుచరులతో పంపించారు.

పెంట్లవెల్లి తాసీల్దార్‌గా హిమబిందు

పెంట్లవెల్లి, జనవరి5 : పెంట్లవెల్లి మండల తాసీల్దార్‌గా హిమబిందు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేసాస్తన్నారు. ప్రజలు రెవెన్యూ అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం మండల ప్రజాప్రతినిధులు,నాయకులు తాసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మదుగం నర్సింహ, భీంరెడ్డి, గోపినాయక్, బాలరాజు, వెంకటేశ్వర్లు, డీసీరవి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన అంబేద్కర్ జీవిత నాటక ప్రదర్శన

కల్వకుర్తి రూరల్, జనవరి 5 : మండలంలోని మార్చాల గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో అభ్యుదయ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన గ్రామ ప్రజలను అలరించింది. అంబేద్కర్ జీవిత చరిత్ర ఇతివృత్తంగా కళాకారులు అద్భుతంగా నాటక రూపకంలో ప్రదర్శించారు. అనంతరం కళాకారులను పలువురు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కళాకారులు పాల్గొన్నారు.

మామిడి యాజమాన్య పద్ధతులపై అవగాహన

పెద్దకొత్తపల్లి, జనవరి 5: మండలంలోని కల్వకోలు గ్రామంలోని రైతు వేదిక లో శుక్రవారం హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మామిడి తోటలో యజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిశంకర్ మాట్లాడుతూ పూత, పిందె దశలో ఆశించే చీడపీడ నివారణ గురించి వివరించారు. కొల్లాపూర్ ఏడీఏ రవి అదేవిధంగా డ్రమ్‌సీడర్ ద్వారా వరి సాగు చేసే విధానంపై, కేవీకే శాస్త్రవేత్త రామకృష్ణ ఆయిల్ పామ్ సాగు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శిరీష సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉజ్వల, ఎంపీటీసీ వెంకటస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాముయాదవ్, రైతులు ధర్మారెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనభోజన మహోత్సవం

నాగర్‌కర్నూల్, జనవరి 5: ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్‌కర్నూల్ డిపోలో వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దేవరాజు ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఆటా, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బాలసరస్వతి, ఎస్‌టీ.రెడ్డి, సూపర్‌వైజర్లు, జే.శ్రీనివాసులు, పరశురాం, యాదయ్య, బాబురావు, బాలస్వామి, రాజలింగం, నారాయణ, పెంటయ్య, రవికుమార్, సత్యం, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.